# M.A.L.D. GOVT. DEGREE & PG COLLEGE,

## GADWAL – 509125,

### Jogulamba Gadwal Dist., Telangana State

NAAC Re-accredited with "B++" Grade, Affiliated to Palamuru Universityy

# మన ఊరు-మన చరిత్ర

**MY VILLAGE :** MARLABEEDU **MANDAL :** DHARUR **DISTRICT :** J. GADWAL.

## STUDENT STUDY PROJECT 2022-23

**SUBMITTED**

**TO**

**TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD**

&

**COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD**

**SUBMITTED BY:**

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| 1. | Vasanth Kumar | 20033024129760 | B.A |
| 2. | Shanthi | 20033024445582 | BZC |
| 3. | B. Amrutha | 20033024445506 | BZC |
| 4. | U. Uma | 20033024445592 | BZC |
| 5. | M. Aswini | 20033024415538 | B.com |

SUPERVISOR :

Sri. J. Bikya Naik :
(College Coordinator)

Sri. M H Nagabhushanam :
( Dist Coordinator)

Principal
Dr.D. Sreepathi Naidu, M.A, B.Ed, Ph.D.,

PRINCIPAL
MALD Govt. Degree College
GADWAL.

# 1. భౌగోళిక నైసర్గిక స్వరూపం

i. జల వనరులు :- మార్లబీడు గ్రామం జోగులాంబ గద్వాల్ జిల్లా, ధరూర్ మండలంలోని ఒక గ్రామం. ఈ మార్లబీడు గ్రామంలో జల వనరులుగా చెరువులు, కాలువలు, బావులు, బోర్ బావులు ఉన్నాయి. ఇందులో బోర్ బావులు – 750, ఉన్నాయి. చెరువులు – 1 ఉంది. నెట్టెంపాడు రిజర్వాయర్ ఉంది. ఈ రిజర్వాయర్ 2006 వ సంవత్సరంలో ఏర్పడింది. కాలువలు – ఒకటి పెద్ద కాలువ, రెండు పిల్ల కాలువలు ఉన్నాయి. నెట్టెంపాడు రిజర్వాయర్ 30 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. రిజర్వాయర్ రాకముందు, కాలువలు రాకముందు బావులు ఉండేవి. అవి కూడా చాలా తక్కువ ఉండేవి. రిజర్వాయర్ వచ్చిన తరువాత భూగర్భ జలాలు పెరిగాయి. ప్రతి ఒకరు కూడా బోర్లు వేసుకున్నారు. రిజర్వాయర్ వచ్చిన తరువాత చాలా బీడు పొలాలు మాగాణి గా మారాయి.

ii. వనరులు :-

మార్లబీడు గ్రామంలో కొండలు లేవు. గుట్టలు – 1 ఉంది. ఇది చాలా పెద్దగా ఉంటుంది. ఇది ధరూర్ గ్రామానికి, మార్లబీడు గ్రామానికి మధ్య ఉంది. కాబట్టి దీన్ని ధర్ గట్టు అంటారు. ఇంకా చిన్న చిన్న గుట్టలు ఉన్నాయి.

ఈ గ్రామంలో బంజరు భూములు - 20 ఎకరాలు ఉంటుంది. అడవులు - 20 ఎకరాలు అభివృద్ధి చెందుతుంది. గ్రామ ఉమ్మడి భూములు - 5 ఎకరాలు ఉంది. వ్యవసాయ యోగ్యమైన భూమి 300 ఎకరాలకు పైగా ఉంటుంది. మా ఊర్లో నల్ల రేగడి పొలాలు చాలా తక్కువ. ఎర్ర పొలాలు ఎక్కువగా ఉన్నాయి. ఇంకా ఇసుక పొలాలు ఉన్నాయి. సౌడు పొలాలు ఉన్నాయి. నివాస ప్రాంతం ఒకటే ఉంది. ఇందులో 700 - 800 ఇండ్లు ఉంటాయి.

## 2. చారిత్రక అంశాలు

మర్లబేరు గ్రామం 300 సంవత్సరాల క్రితం ఏర్పడింది. గ్రామం ఏర్పడిన మొదటి నుంచి ఈ గ్రామానికి మర్లబేడు అనే పేరే ఉంది. ఈ గ్రామానికి మర్లబేరు అని పేరు రావటానికి కారణం ఇది మధ్యలో ఏర్పడిన గ్రామం. ఈ గ్రామానికి పొలిమేర లేదు. తర్లం పాడు, చెన్న రెడ్డి పల్లె, కోతుల గిద్ద అనే గ్రామాల మధ్య ఇది ఏర్పడింది. ఇది గ్రామంగా ఏర్పడక ముందు అడవి ప్రాంతంగా ఉండేది. వేరే వేరే గ్రామాల నుంచి ప్రజలు వచ్చి నివాసాలను ఏర్పర్చుకున్నారు. అలా మెల్ల మెల్లగా గ్రామంగా అభివృద్ధి చెందింది. మా గ్రామంలో ప్రస్తుతం ఆంజనేయ స్వామి ఆలయం ఉంది. ఈ ఆలయం గ్రామం ఏర్పడినప్పుడు లేదు. ఈశ్వరుడి ఆలయం కూడా ఉంది. ఈశ్వరుడి

ఆలయం 10 సంవత్సరాల క్రితం ఏర్పడింది. ఆంజనేయ స్వామి ఆలయం 60 సంవత్సరాల క్రితం ఏర్పడింది. ఈ గ్రామం అంచున ఒక దర్గా ఉంది. దాన్ని గోకరమయ్య దర్గా అంటారు. ఇంకా కట్టమ్మ గుడి, పోలమ్మ గుడి ఉన్నాయి. అలాగే ఊరు మధ్యలో ఒక చర్చి ఉంది. ఈ ఊర్లో ఎలాంటి శాసనాలు లేవు.

మార్లబేరు గ్రామంలో ఊరి పొంటి దగ్గర ఊరబావి ఉంది. అప్పట్లో ఊరి ప్రజలందరు ఈ బావి నీళ్ళే తాగేవాళ్ళు. ఈ ఊరి కట్టమ్మ గుడి సమీపంలో ఒక బురుజు, ఊర బావి సందులో ఒక బురుజు ఉండేది. ఈ బురుజులను శత్రువులను గుర్తించటానికి, వాటి మీద ఎక్కి చూడటానికి ఉపయోగించారు. కానీ ఈ బురుజులు లేవు. కనీసం వాటి అవశేషాలు కూడా లేవు. పూర్తిగా అంతరించిపోయాయి. ఈ గ్రామంలో 7 చెదర బావులు ఉండేవి. కానీ ఇప్పుడు లేవు. మార్లబేరు గ్రామం పక్కన అంగపల్లి అనే చిన్న పల్లెటూరు ఉండేది. ఆ ఊర్లో ఆరేళ్ళ, మూడేళ్ళ వాళ్ళు ఉండేవారు. వాళ్ళు ఇప్పుడు లేరు. పూర్తిగా అంతరించిపోయారు. వారు నివసించిన ఇండ్ల పాత గోడలు మాత్రమే మిగిలి ఉన్నాయి.

అప్పట్లో గ్రామ ప్రజల జీవన విధానం అంతగా మెరుగు పడలేదు. ఎలాంటి సౌకర్యాలు లేవు. వాహనాల సౌకర్యం ఉండేది కాదు. ఎక్కడికైనా వెళ్ళాలంటే ఎడ్ల బండి

ద్వారా లేదా కాలి నడకన వెళ్ళాలి. విద్యుత్ సౌకర్యం లేదు. నీటి సౌకర్యం లేదు. తాగునీటి కోసం ఎంతో దూరం నడిచే వాళ్ళు. ప్రస్తుతం ఉన్న టెక్నాలజి అప్పుడు లేదు. మనుషుల మధ్య ప్రేమానుబంధాలు ఉండేవి. వ్యవసాయం చేసుకొని సంతోషంగా ఉండేవాళ్ళు. పాడి పశువులను పెంచుకునే వాళ్ళు. వాటితో వచ్చే ఆదాయంతో జీవనాన్ని గడిపే వాళ్ళు.

గ్రామంలో సామాజిక వర్గాలు అనగా మున్నూరు కాపు వాళ్ళు, మాదిగ, ఎరుకలి, కుమ్మరి వాళ్ళు, కమ్మరి వాళ్ళు, మంగలి వాళ్ళు, మాదిగ వాళ్ళు, కురువ వాళ్ళు, ముస్లింలు ఉన్నారు. వీళ్ళు ప్రస్తుతం కుల వివక్షత, భేదాలు లేకుండానే జీవిస్తున్నారు. కానీ అప్పుడు వీళ్ళ మధ్య కుల వివక్ష ఉండేది. ఒకరితో ఒకరు ప్రేమగా ఉండే వాళ్ళు కాదు. కాపులు తక్కువ కులాల వారిని పక్కన కూడా రానివ్వరు. నీళ్ళ కోసం ఊరబావి దగ్గరకు వెలితే కాపులు తక్కువ కులాల వారిని రానిచ్చే వాళ్ళు కాదు. ఇలా అన్ని విషయాలలో కుల వివక్షత చూపించే వారు. పాఠశాలల్లో కూడా సమానత్వం ఉండేది కాదు. కాపోళ్ళు కూర్చునే చోటు వేరే కులం వారు కూర్చునే వాళ్ళు కాదు. చాలా దూరం కూర్చునే వాళ్ళు.

# 3. ఆర్థిక అంశాలు

• ఏ ఏ పంటలు పండించే వాళ్ళు.

అప్పట్లో బోరులు, బావులు లేవు కాబట్టి వర్షం ద్వారానే పంటలు పండించేవాళ్ళు. అవి సజ్జలు, ఉలువలు, పెసర్లు, రాగులు వంటి పంటలు. అరికలు, కొర్రలు, వంటి పంటలు పండించే వాళ్ళు. ఈ పంటలకు ఎక్కువ నీరు అవసరం లేదు. కొద్దిగా తేమ ఉంటే చాలు పండుతాయి. అందుకనే ఇలాంటి పంటలు వేసేవారు.

ఈ గ్రామంలో ఉలి, కుమ్మరి, కమ్మరి, మాదిగ, కర్రగళ్ళు, సున్నపుగళ్ళు, వడ్రంగి, వంటివి ఉండేవి. వారి వారి కులాలను బట్టి వారు ఆ వృత్తులు చేసే వాళ్ళు. మాదిగ వాళ్ళు చెప్పులు కుట్టడం, కుమ్మరి వాళ్ళు కుండలు చేసే వాళ్ళు, కమ్మరి వాళ్ళు కొలిమి పెట్టేవాళ్ళు, వడ్రంగి పని అనగా వడ్లోళ్ళు చెక్క తెచ్చి వ్యవసాయ పనిముట్లు, ఇతర వస్తువులు మొదలైనవి చేసేవాళ్ళు. అపుడు వ్యవసాయం పెద్దగా అభివృద్ధి చెందలేదు కాబట్టి ప్రజలు వాళ్ళు కుల వృత్తుల పై ఆధారపడి జీవనం సాగించేవాళ్లు. కానీ ఇపుడు వ్యవసాయం బాగా అభివృద్ధి చెందింది. మా గ్రామంలో రిజర్వాయర్ రావడంతో కొద్ది కొద్దిగా భూగర్భ జలాలు పెరుగుతూ వచ్చాయి. మెల్ల మెల్లగా అన్ని కులాల వారు, అందరూ

వ్యవసాయానికి అలవాటు పడ్డారు. ఇప్పుడు ఊర్లో ...తి ఒకరు వ్యవసాయం చేస్తున్నారు. అందరూ వాళ్ళ ...ల వృత్తులను మరిచిపోయారు. విడిచి పెట్టారు. ప్రస్తుతం ఆ వృత్తులు ఏమి లేవు.

ఈ గ్రామానికి విద్యుత్ సౌకర్యం లేనపుడు వ్యవసాయానికి, తాగునీటికి చాలా కష్టంగా ఉండేది. వ్యవసాయం వర్షం నీటితో చేసేవారు. అప్పుడు ఇప్పుడు వేసే పంటలు వేసేవాళ్ళు కాదు. తక్కువ నీటితో పండే పంటలు వేసేవాళ్ళు. అవి సజ్జలు, జొన్నలు, ఆముదాలు, కొర్రలు, అరికలు వంటి పంటలు పండించేవాళ్ళు. ఒకవేళ నీటి అవసరం వస్తే మోట కొట్టేవారు. అనగా బావి నుండి నీళ్ళను తోడి పంటలకు పోసేవాళ్ళు. ఈ విధంగా పండించేవాళ్ళు.

గ్రామంలో వ్యవసాయం ఇంకా బాగా అభివృద్ధి చెందలేదు కాబట్టి ఎక్కువగా పశువులను పెంచుకునే వాళ్ళు, గొర్రెలు, బర్రెలు, మేకలు వంటివి పెంచుకునే వాళ్ళు. పాడి పంటలు అప్పుడు వ్యవసాయం పెద్దగా లేదు. చాలా తక్కువ. కానీ ఇప్పుడు పశువులు పెంచడం లేదు. అప్పుడు కోళ్ళ ఫారమ్‌లు

లేవు. ప్రతి ఇంట్లో కోళ్ళను పెంచుకునే వాళ్ళు. కానీ ఇప్పుడు ఇళ్లల్లో కోళ్ళను పెంచడం లేదు. ఇండ్లల్లో పెంచడం తగ్గిపోయింది. కోళ్ళఫారములు వచ్చాయి. ప్రస్తుతం మా ఊళ్లో తొమ్మిది కోళ్ళఫారములు ఉన్నాయి. అప్పుడు ప్రతి ఇంటికి పశువులు ఉండేవి. ఇప్పుడు ఊరు మొత్తంలో రెండు, మూడు ఇండ్లకు మాత్రమే ఉన్నాయి.

మా గ్రామానికి విద్యుత్ 15–20 సంవత్సరాల వచ్చింది. వీధి దీపాలు 10–15 సంవత్సరాల క్రితం వచ్చింది. 10–15 సంవత్సరాల క్రితం పాఠశాలకు విద్యుత్ వచ్చింది. అంతకు ముందు విద్యుత్ లేనపుడు దీపాలు పెట్టుకునే వాళ్ళు. వీధి దీపాలు ప్రస్తుతం ఉన్నాయి. కానీ ఇంతకు ముందు దీపాలు వీధి దీపాలు లేవు. గ్రామానికి పాఠశాల వచ్చిన కొత్తలో గ్రామ ప్రజలు చాలా సంతోషించారు. కానీ వాళ్ళు చదువుకోలేని పరిస్థితులు ఉన్నాయి. ఎందుకంటే అప్పుడు పనులు చాలా తక్కువ. వాళ్ళు జీవనం సాగించడానికి బర్రెలు, గొర్రెలు, పశువులు పెంచుకుని వాళ్ళు. బాగా డబ్బున్న వాళ్ళు మాత్రమే చదువుకునే వాళ్ళు.

మా ఊర్లో మామిడి తోటలు, మోసంబి పళ్ళ తోటలు వంటివి ఉన్నాయి. ఇప్పుడు భూగర్భ జలాలు పెరగడం వలన పళ్ళతోటలు ఉన్నాయి. లేకపోతే ఇలాంటి పంటలు, తోటలు ఉండేవి కావు. అప్పుడు ఇలాంటి తోటలు లేవు.

మా ఊర్లో సంవత్సరానికి ఒక సారి ఉరుసు జరుగుతుంది. ఊర్లోకి అప్పుడు అప్పుడు సర్కస్ చేసే వాళ్ళు వస్తారు. అప్పట్లో అయితే నాటకాలు వేసే వాళ్ళు. కానీ ఇప్పుడు నాటకాలు లేవు. గ్రామానికి సంబంధించిన ప్రత్యేక పండుగలు ఏమి లేవు. కులాలను బట్టి వారి పండుగలు ఉన్నాయి. క్రిస్టియన్స్ క్రిస్మస్ పండగ చాలా పెద్దగా జరుపుతారు. హిందువులు సంక్రాంతి, దీపావళి పండుగలు చాలా బాగా జరుపుతారు. దసరా, బతుకమ్మ పండగలు కూడా చేస్తారు. ముస్లింలు బక్రీద్, రంజాన్ వంటి పండగలు జరుపుకుంటారు.

మా గ్రామంలో చరిత్ర తెలిసిన వాళ్ళు పెద్దగా ఎవరూ లేరు. పెద్ద పెద్ద నాయకులు కూడా ఎవరూ లేరు. గ్రామ సర్పంచ్ గా మాత్రమే పోటీ చేసారు. గ్రామంలో పెద్దగా చదివిన వాళ్ళు లేరు, కాబట్టి

రాజకీయాలు పెద్దగా తెల్వదు కాబట్టి, ఎక్కువ పట్టించుకోరు.

మా గ్రామంలో అప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎలాంటివి లేవు. కావున కానీ ఇప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చాలా మొదలుపెట్టారు. పురపాలక సంఘం ఏర్పాటు చేశారు. ప్రతి ఇంటికి చెత్త బుట్టలు ఇచ్చారు. వీధి వీధిలోకి ప్రతి రోజు చెత్త బండిలు వచ్చి చెత్త తీసుకుపోతున్నారు. ఊరు చివరన డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేశారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ కుళాయిలు వచ్చాయి. ఒక ప్రభుత్వ (ఆసుపత్రి) కూడా ఏర్పాటు చేశారు. అప్పుడుతో పోలిస్తే మా ఊరు ఇప్పుడు చాలా బాగుంది.

ఒకప్పుడు జీవనం సరిగ్గా ఉండేది కాదు. ఎందుకంటే అప్పుడు ఎలాంటి సౌకర్యాలు లేవు కాబట్టి. గ్రామం వెనకబడింది. అప్పుడు నీళ్ల వసతి తక్కువగా ఉండేది. అప్పుడు వర్షం వలన కుంటలు నిండిన నీటిని తాగేవారు. కానీ ఇప్పుడు ప్రతి ఇంటికి నల్లలు ఉన్నాయి. ఇప్పుడు నీరు పుష్కలంగా ఉంది. నీటి

సమస్యలు లేవు. అప్పుడు తినడానికి తిండి దొరికేది కాదు. ఒక పూట తిని రెండు పూటలు పస్తులుండే వాళ్ళు. కానీ ఇప్పుడు పంటలు బాగా పండించడం వల్ల తిండి కొరత లేదు. ఎరువులు వాడేస్తున్నారు. ఇప్పుడున్న చేతి వృత్తులు, కులవృత్తులు అన్నీ మాయం అయ్యాయి. అందరూ వ్యవసాయం చేస్తున్నారు. అప్పుడు వాళ్ళు మంచి తిండి తిని చాలా గట్టిగా ఉండేవాళ్ళు. 100 సంవత్సరాలు బ్రతికే వాళ్ళు.

మా గ్రామంలో అప్పుడు ఉండే వృత్తులు. కానీ ఇప్పుడు లేవు. అప్పుడు కూడా కుల వృత్తులు చేసేవారు వేరే వృత్తుల వారితో బాగా కలిసి మెలిసి ఉండేవారు. ఒకరితో ఒకరికి అవసరం వచ్చినప్పుడు వాళ్ళు ఒకరి అవసరాలు ఒకరు తీర్చుకునే వాళ్ళు ఈ విధంగా గ్రామ ప్రజలు ఉండేవాళ్ళు.

మం॥ పేరు :- మార్లబీడు (గ్రా) ధరూర్ (మ) గద్వాల్ జిల్లా.

## మా ఊరి యొక్క జీవన విధానం - మరియు చరిత్ర

1). సామాజిక అంశాలు

i). గ్రామంలో కులాల మధ్య మతాల మధ్య ఉండే అనుబంధాలు,

ముందుగ మనం కులం మరియు మతాల గురించి తెలుసుకొందాము.

**కులం** కులం అనునది సమాజం నందు ఒక వ్యక్తిని తేలికగా గుర్తించబడుటకే. పేరు ముందు. వర్ణ వృత్తి పేరుతోని సామాజిక వర్గాలకు మారు పేరు. కులంగా వర్గీకరించేరు.

**మతం** :- సమాజం నందు ఉన్నటువంటి ప్రాకృతమైన శక్తులపై ఉన్నటువంటి నమ్మకం. విశ్వాసం. దాన్ని మతంగా అభివర్ణించేరు.

**గ్రామం నందు ఉన్న కుల మత అనుబంధాలు**

మా ఊరు. మార్లబీడు గ్రామం. ధరూర్ మండలం జోగులాంబ గద్వాల్ జిల్లా. యందు వెనుకబడిన గ్రామం మా గ్రామం నందు. కులం పట్టింపులు గాని. మతపట్టింపులు గాని లాగ లేవు. అన్నా అంటా తమ్మి చెల్లెల అందరు కూడా కలిసిగా కులమతాలు మరుగుతు తమ జీవితా

భావాలను కలుపుకుంటారు. మా గ్రామంలో ఉన్నటువంటి
మతాలు పరిశీలించినట్లయితే,

1) హిందు మతం
2) ముస్లిం
3) సిక్కు
4) క్రైస్తవ
5) ఇతర. ఇతరత్రా తెగలకు చెందినవారు ఉన్నారు.

మా గ్రామంలో మొత్తం 3000 లకు పైగా జనాభా ఉన్నా గ్రామం నందు పైన తెలిపిన మతాలవారు ఉన్నారు. అందరు కూడ ఐక్యంగా నివసిస్తారు. కులం మతం జాతి వర్గ భేద ము లేనటువంటి సమాజం గ్రామంలో అందరు కూడ ఐకమత్యంతో జీవిస్తారు. మంచితనమైన వ్యక్తి స్వభావంతో ఉంటారు.

## కులాల మధ్య సంబంధాలు

గ్రామంలో కులం, మతం, భాషా భేదం లేనటువంటి వాతావరణం చాలా తక్కువ. కావున అందరు కూడ కలిసిమెలిసి స్వభావంతో కలిసి మెలసి జీవిస్తారు. అందరు పరస్పరం సహకారం మంచి స్వభావంతో ఉంటారు. నేటి సమాజంలో అన్ని మతాల

చెప్పుకోవాలంటే మా ఊరిలో చాలా కులాలు ఉన్నప్పటికీ అలాంటి వాతావరణం చూద్దాం అన్నా కొంచెమైనా కనబడదు. ఏ మతమైన లేదా ఏ కులమైన వారైన సరే ఏ అవసరం ఉన్న సరే మేము ఉన్నాం అంటూ అందరు కూడ ఒకే మతంగా మసలుకొంటారు. ఆనందంగా జీవిస్తారు. తమ చుట్టు ఉన్న వాతావరణంలో. కుల మత భేదాలకు తావు లేకుండ అందరు. కూడ కలిసికట్టుగ జీవించడం అనేది చాలా సంతోషకరమైనటువంటి అంశం.

ii) వివిధ సామాజిక వర్గాల మధ్య ఏకీకరణం ఎలా ఉన్నాయో తెలుపు. ?

మా ఊరి నుండు చూసుకున్నట్లయితే చాలా రకాలైనటువంటి సామాజిక వర్గాలతో ఉన్నవి. అందు యందు అందరు కూడ ఆత్మీయ స్వభావంతో ఉంటారు ఈ వర్గాలు. ఇతరులతో ఎప్పుడు కలిసిమెలిసి స్వభావం కలిగినటువంటి వ్యక్తి సామర్థ్యం కలిగి ఉంటారు. ఏకీకరణంచుకొనే విధానం కూడ చాలా ముఖ్యంగా ఉంటుంది. మా ఊరిలో ఉన్నటువంటి వర్గాల మధ్య. ను పిల్లలందరికి. కూడ స్వేచ్ఛ ప్రాంతమైనటువంటి వాతావరణం ఉంటుంది. అందరికి సమానత్వం అనేది ఉంటుంది.

చరిత్ర ఆధారంగా చూసిన గొప్ప గ్రామం నందు వర్ణ తేడాలు అంతగా లేనటువంటి వాతావరణం కలిగి ఉన్నారు రాగ ద్వేషాలకు చోటు లేనటువంటి. సంస్కృతి ఉన్నది అను టలో ఎలాంటి సందేహం లేదు అన్నది సత్యంగా చెప్పుకోవాల్సి న విషయం. అందరు గొప్ప అన్నదమ్ముల వలె అన్నారు సౌభ్రాతృత్వంగా జీవిస్తారు అన్నది అభినందించాల్సినటువంటి విషయం. ఇంత కన్నా ఏం కావాలి మా ఊరి గురించి చెప్పడానికి

2). సాంస్కృతిక అంశాలు.

i) గ్రామానికి సంబంధించినటువంటి. ఆటపాటలు. జాతరలు మరియు ఆధ్యాత్మిక వాతావరణం. ?

మా గ్రామం నందు చూసుకున్నట్లయితే. ఆటపాటలకు మరియు జాతరలకు ప్రత్యేక స్థానం ఉన్నది. కాబట్టి గ్రామంలో ఆట పాటలు. ఎవరికి కోలాట సమూహం వారికి కలిసి ఊరు మొత్తం ఎంతో సందడిగా ఉంటుంది. ఏ చిన్న కార్యక్రమం జరిగినా గొప్ప ఆట పాటలతో అంబరాన్నంటే విధంగా నిర్వహి స్తారు అందరు కలిసి డాన్సు చూడగానికి వెళ్తుంటారు. చరిత్ర ఆధారంగా చూసినట్లయితే కూడా. చాలా రకమైనటువంటి ఆధ్యాత్మిక స్వభావం కలిగి ఉన్న గ్రామంగా అభివృద్ధి చెందినది

## గ్రామం నందు. ఆటలు మరియు పాటలు.

1) క్రికెట్
2) కబడ్డీ
3) వాలీబాల్
4) కోకో. మరియు ఇతరత్ర చిన్న ఆటలు.

గ్రామంలో ఉన్నటువంటి యువత పైన పేర్కొన్నటువంటి ఈ ఆటల యందు ఆసక్తి కనబరుస్తున్నారు. మరియు చిన్న పిల్లలు అయినటువంటి వాళ్ళు. ఇతర చిన్న ఆటలు ఆడుతున్నారు. గ్రామం నందు క్రీడలకు ప్రాధాన్యమైనటువంటి. ప్రాధాన్యత ఇస్తున్నారు.

## గ్రామం నందు జాతరల ఉత్సవాలు. మరియు ఊరేగింపులు.

గ్రామం కాబట్టి. ఉత్సవాలు మరియు జాతరలు. చాలా సంప్రదాయ కరంగా జరుగుతాయి. గ్రామంలో. ముఖ్యంగా అన్ని జాతరలకు సంబంధించిన వారు అందరు కూడా పెద్ద సంఖ్యలో కులాల వారి జేజేలు కేరింతల. పాల్గొంటారు. తద్వారా గ్రామంలో ఉత్సవాల 6 ఆడంబరంగా జరుగుతాయి. అందులో ముఖ్యంగా చెప్పుకోవాల్సినది. శోకరు సాబ్. ఉరుసు. ప్రాముఖ్యమైనది. ఈ ఉత్సవం ప్రతి సంవత్సరం కూడా జనవరి మాసంలో గ్రామ ప్రజలందరు. ఎంతో ఘనంగా నిర్వహిస్తారు.

ఈ తీర్థ నందు. అన్ని మతాలకు సంబంధించిన వారు అం
దరు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొంటారు.

**తీర్థ జరుగు విధానం మతాల ఆచారంగా,**

హిందువుల విషయానికొస్తే. గ్రామానికి సమీపంలో. జొకర్ బాయి చెట్టు ఉన్నది. తీర్థ రోజున ఊరిలోని మహిళలందరు కూడా. చెట్టు దగ్గరకు వెళ్ళి పూజ కార్యక్రమాలను నిర్వ స్తుంటారు.

ముస్లింల విషయానికొస్తే అయితే. తమ అర్పనల యందు తెచ్చుకునటువంటి జంతువులను దేవునికి. అర్పిస్తారు దాన్ని. ఇంకొకరకంగా. జంతుబలి గా. పేర్కొంటాను.

ఈ విధంగా. మా గ్రామంలో తీర్థ కార్యక్రమం జరుగును

**iii). గ్రామానికి సంబంధించినటువంటి పండుగలు - మరియు ఉత్సవ కార్యక్రమాలు.**

మా ఊరి గురించి చెప్పాలంటే. తెలుగుతేనంతగా ఉత్పించిన దాని కన్నా కూడా. పండుగలు. మరియు. ఉత్సవ కార్యక్రమాలు. జరుగుతాయి. ఊరిలో అన్ని మతాలకు సంబంధించిన వారు ఉండటం వలనంగా. గ్రామంలోని ప్రం ఓటకు అన్ని కూడా. ఉత్సవాలుగా జరుగుతాయి. ముఖ్యంగా

## మా ఊరి యందు జరుపుకొను పండుగలు.

1) సంక్రాంతి
2) ఉగాది
3) దీపావళి
4) క్రిస్మస్
5) రంజాన్
6) విజయదశమి
7) గుడ్ ఫ్రైడే
8) మొహర్రం
9) వినాయక పౌర్ణమి
10) అంబేడ్కర్ జయంతి

ప్రజలు పలు రకాల పండుగలు. జరుపుకొంటారు

గ్రామం యందు అన్ని రకాలకు సంబంధించిన వారు అందరు ఉన్నారు కాబట్టి. అన్ని పండుగలు కూడా ఘనంగా జరుపు కొంటారు. పండుగ రోజును ప్రారంభించుకొని. ఇది పండుగ అని తలచుకొని వచ్చు పండుగ దినన అందరు కూడా తమ అచ్చుకొన్నటువంటి కొత్త బట్టలను ధరించుకొని. తమ దేవుని ప్రార్థన మందిరములకు వెలుతారు. పూజలను. ప్రార్థనలను నిర్వహించు కొంటారు. అందరు కూడ. కులాల పండుగలో పండుగలను ఆహ్వానిస్తారు.

## గ్రామంలోని ఉత్సవాలు.

ఉత్సవాలను చూసుకున్నట్లైతే పెద్ద పండుగ ఉత్సవాలు మరింతవి. ఏరువాక పౌర్ణమి ఉత్సవాలు అనేవి ప్రాముఖ్యమైన పాత్రను వహిస్తాయి. వాటిని గురించి తెలుసుకుందాం.

### ఏరువాక పౌర్ణమి

మా ఊరిలందు ఏరువాక పౌర్ణమి రోజు. అనేది వంటి ప్రత్యేకంగా. భావిస్తారు. ఇది వ్యవసాయానికి ముఖ్యజీవులు (ఎద్దులు. కోడెలు.) మొదలగు. పండుగని నిర్వహించేవారు పౌర్ణమి రోజునాడు అందరు కూడా పిండివంటలు చేసుకొంటారు. ఈ ఉత్సవం రోజు నాడు అన్ని మాతలకు సంబంధించి ప్రతి ఒక్కరి. భక్తితో. నిర్వహిస్తుంటారు. తర్వాత ఆ మాతలకి ప్రసాదాలను చేసి. సాయంత్రం పూట వాటిని ఊరిలోని వీధుల్లకి తీసుకొస్తారు. మా ఊరి గుడి దగ్గర. అందరి సమక్షంలో ఆటలను. ఆడిస్తారు. వాటిలో గెలిచిన. ఎద్దులను ఊర్ల సందుల్లో ఊరేగిస్తారు. తద్వారా ఈ తంతు ఉత్సవం ముగిస్తుంది.

## ఊరి నందు పెద్ద ఉత్సవాలు.

ఈ ఉత్సవాలను గ్రామంలోని అన్ని వర్గాలకు సంబంధించి వారు అందరు కూడ జరిపిస్తారు. ఈ ఉత్సవాలను కలిసి కట్టుగా తమ సంతోషమును పంచుకొని. వీధి వీధుల యందు ఎంతో ఉన్నదంగా. గ్రామ వీధులలో. కొత్త వస్త్రములను. ధరించి తయారై చేసి. గ్రామ వీధులలోకి ఊరేగిస్తారు. ఈ విధంగా మా గ్రామం పెద్ద ఉత్సవాలు అనుష్ఠానం వంటివి జరుగును.

## IV గ్రామంలో అక్షరాస్యత - మరియు నిరుద్యోగం,

అయితే మరియు. ఇప్పటి కాలంలో. చూసినట్లయితే గ్రామంలో. అక్షరాస్యత పెరిగింది. ఊరిలో ఉన్న ప్రజలకు కొత్త జ్ఞానం రావడం వలన. తమ పిల్లలను ఉత్తమ సంస్థల. పాఠశాలలకు పంపిస్తున్నారు.

గ్రామంలో అక్షరాస్యత చూసినట్లయితే. 80%. వరకు చదువుకున్న యువతి యువకులు ఉన్నారు. ఇందులో. ఇంత మంది చదువుకున్న సరే నిరుద్యోగం వెంట పడుతున్నది కూడ ప్రస్తుత సామాన్యంగా మారింది. ఊరి యువత్వంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఆ.15 మంది వరకు ఉండవచ్చు. ఇది గమనించి యువత గ్రామంలోని వ్యవసాయం వంటి పరిశ్రమలలో అనుభవంతో తమ యొక్క కర్తవ్యం చరణను. కొనసాగిస్తారని. నిరుద్యోగ సమస్యను తొలగించేసి. తగ్గించి భావి తరాలకు భవిష్యత్తు ఇవ్వాలి,

24 గంటల కరెంటు వస్తున్నది కాబట్టి మా గ్రామంలో రైతులు రాత్రి వేళల్లో చేనులోకి వెళ్ళి నీళ్ళు పెట్టాల్సిన అవసరం లేకుండా పగటి సమయంలో హాయిగా పెట్టడం సంతోషకరమైన మార్పు వచ్చింది

## త్రాగు నీటి సమస్యను పారద్రోలడం.

తెలంగాణ వచ్చిన తర్వాత గ్రామంలో త్రాగు నీటి సమస్య తీరిందని ~~చెప్పింది~~ చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రం రాకముందు గ్రామం నుండి KL.mitres దూరం వెళ్ళి నీళ్ళు తెచ్చుకొనే పరిస్థితి ఉన్నది. కాని ఇప్పుడు. KCR. గారు ప్రవేశపెట్టినటువంటి మిషన్ భగీరథ పథకం వల్ల. నీటి సమస్య తీరిందని చెప్పవచ్చు.

## వ్యవసాయ అభివృద్ధి

కృషి అభివృద్ధి తర్వాత. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గ్రామంలో ఉన్న డ్యామ్ కి నీటిని. నింపుతుండటం మూలంగా బెట్టెంపాడు. రిజర్వాయర్. ఉండటం మూలంగా గ్రామంలో వ్యవసాయం కూడా అభివృద్ధి చెందింది. రైతులకు కూడా వ్యవసాయ పరమైనటువంటి. వాతావరణం ఏర్పడింది.

ఇట్లు

వసంత్ కుమార్
మార్లబీడు గ్రా॥